ఎస్సార్ నగర్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనాథ్‌రెడ్డి

వెంగళరావునగర్, మార్చి 4: సంజీవరెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్‌గా టి.శ్రీనాథ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్.ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సతీష్ సైబరాబాద్ ఐటీ సెల్‌కు బదిలీ అయ్యారు. 2002వ బ్యాచ్‌కు చెందిన శ్రీనాథ్‌రెడ్డి తొలుత నిజామాబాద్ జిల్లాలో పనిచేశారు. ఆ తరువాత పదోన్నతిపై నగరంలోని కాలాపత్తర్ పోలీసు స్టేషన్‌కు వచ్చారు. నగరంలోని గాంధీనగర్, ముషీరాబాద్, టాస్క్ ఫోర్స్, ఎస్‌బీ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో మమేకమవుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

జూబ్లీహిల్స్ రోడ్ నం.60లోని శ్రేష్ఠ ది స్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేలో నృత్యం చేస్తున్న చిన్నారులు. – బంజారాహిల్స్, మార్చి 4

బస్తీ దవాఖానలతో పేదలకు మెరుగైన వైద్యం

బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్

దత్తానగర్‌లో బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హిమాయత్‌నగర్, మార్చి 4: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, హైదరాబాద్ జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్‌తో కలిసి సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని దత్తానగర్‌లో బస్తీ దవాఖానను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, ఈ దవాఖానలో ఒక డాక్టర్, ఒక నర్సు, ఒక ఆయా అందుబాటులో ఉండి ప్రజల వ్యాధులను తెలుసుకుని వారికి కావాల్సిన వైద్యం అందించి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారని తెలిపారు. బస్తీ దవాఖానలో పేదలకు పైసా ఖర్చు లేకుండానే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, పేదలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గగన్‌మహల్ యూపీహెచ్‌సీ దవాఖాన డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ వికాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జి.రామన్ గౌడ్, సర్ప రాజ్, పాలడుగు శ్రీనాథ్, జైస్వాల్, బింధ్యా, అనీష్, ఆద్నాన్, యూసుఫ్, ఇస్మాయిల్, కాంగ్రెస్ నాయకులు శివ, నహీం, ముజ్జులాల్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ అనితా రామచంద్రన్‌కు వినతి ప్రతాన్ని అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలివ్వాలి

హిమాయత్‌నగర్, మార్చి 4: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి బకాయి ఉన్న నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ప్రతినిధి బృందం సోమవారం హిమాయత్‌నగర్‌లోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో కమిషనర్ అనితా రామచంద్రన్‌కు వినతి ప్రతాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యండి.యూసుఫ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు అందకపోవడం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులందరికీ 1వ పే కమిషన్ నిర్ణయించిన ప్రకారం, రూ.19 వేల వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ, అర్జీయ సెలవులు వర్తింపజేయాలని జేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.జయచంద్ర, టి.నరసింహారెడ్డి, వెంకటరాజం పాల్గొన్నారు.

ముగిసిన మల్లన్న స్వామి జాతర

మల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన నాగవెల్లిలో పాల్గొన్న భక్తులు

ఎర్రగడ్డ, మార్చి 4: బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలో మూడు రోజులుగా కొనసాగిన మల్లన్న స్వామి జాతర సోమవారం ముగిసింది. చివరి రోజు జరిగిన నాగవెల్లి, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మహిళలు సహా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఒగ్గు కళాకారులతో పాటు జాతర నిర్వహణకు సహకరించిన భక్తులకు సన్మానం చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ మానుక మహేష్ యాదవ్, వైస్ చైర్మన్ శివన్న యాదవ్, అధ్యక్షుడు సలేంద్రి అంజనేయులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తిరాజు వీరేష్ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

బండ్లగూడ, మార్చి 4: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని అధిరోహించేందుకు కృషి చేయాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి రాంరెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లిస్‌లో లఘు నాటకాలను ప్రదర్శించారు. గణితంలో వివిధ రకాల ప్రాజెక్ట్‌లను రూపొందిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాంరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజంపై పూర్తి అవగహనను కల్గి ఉండాలన్నారు. అనంతరం, ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు.

ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి రాంరెడ్డి, తదితరులు

మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా మధుసూదన్ రెడ్డి

వెంగళరావునగర్, మార్చి 4: మధురానగర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా డి.మధుసూదన్ రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల పోలీసు ఇన్‌స్పెక్టర్ల బదిలీల్లో భాగంగా మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సైదులును ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో మల్టీ జోన్-2 నుంచి మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వులను జారీ చేశారు. 2009వ బ్యాచ్‌కు చెందిన మధుసూదన్ రెడ్డి తొలుత నిజామాబాద్ జిల్లాల్లో పనిచేశారు. అనంతరం, అల్వాల్ పోలీసు స్టేషన్‌తో పాటు సైబరాబాద్‌లోని ఐటీ విభాగంలో పని చేశారు. మధురానగర్ ఠాణా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పౌరుల సహకారంతో పనిచేస్తానని అన్నారు. తోటి సిబ్బంది సహకారంతో నేరాలను నియంత్రిస్తామని పేర్కొన్నారు.

బోరబండ ఠాణా ఎస్‌హెచ్‌ఓగా వీరశేఖర్

ఎర్రగడ్డ, మార్చి 4: బోరబండ పీఎస్‌లో ఎస్‌హెచ్‌ఓగా పని చేసిన ఆదిరెడ్డి మూడు రోజుల క్రితం ఫలక్‌నుమా ఠాణాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జూబ్లీహిల్స్ ఠాణాలో డీఐగా విధులు నిర్వహించిన ఎస్.వీరశేఖర్ సోమవారం బోరబండ పీఎస్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. బోరబండ డీఐ భూపాల్ గౌడ్‌తో పాటు ఎస్సైలు పరిచయం చేసుకున్న అనంతరం, నూతన ఎస్‌హెచ్‌ఓ ఠాణా పరిధిలో పర్యటించారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై చర్యలు తీసుకోవాలి

మణికొండ, మార్చి 4: గండిపేట మండలం వట్టినాగులపల్లి రెవెన్యూ పరిధిలో భూదాన్ భూములను అన్యాక్రాంతం చేసిన గండిపేట మాజీ తహసీల్దార్ రాజశేఖర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులు రియాజ్, మల్లేష్, శంకరయ్య, స్వామిలతో కలిసి జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం, పుస్తకాల నర్సింగరావు, ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ, రాజశేఖర్ గండిపేట్ తహసీల్దార్‌గా ఉన్నా సందర్భంగా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేశారన్నారు. చెరువులను, వాగులను కబ్జా చేస్తుంటే నిర్లక్ష్యంగా ఉండటమే కాకుండా కబ్జాదారులతో కుమ్మక్కయ్యారన్నారు. అనేక రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడంతో పాటు ఈ కాలంలో 22 ఏ రిజిస్టర్‌ను ప్రభావితం చేశారన్నారు. గత తహసీల్దార్ రాజశేఖర్‌ని వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం విషయంలో సంబంధం ఉన్న అన్ని స్థాయిల అధికారులపై విచారణ జరిపి తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే భూదాన భూములను స్వాధీనం చేసుకోని ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోతే పేదలతో గడిసెలు వేయిస్తామని హెచ్చరించారు.

సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్సింగరావు, రాష్ట్ర సమితి సభ్యులు యాదయ్య

మహా శివరాత్రి ఉత్సవాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్ రామయ్య, ఈవో లావణ్య తదితరులు

మార్చి 8న మహా శివరాత్రి వేడుకలు

బంజారాహిల్స్, మార్చి 4: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు మార్చి 8న ఘనంగా నిర్వహించనున్నట్టు పాలక మండలి చైర్మన్ చుండూరి రామయ్య, ఆలయ ఈవో ఎన్.లావణ్య తెలిపారు. ఆలయంలో సోమవారం నిర్వహించిన పాలక మండలి సమావేశంలో భాగంగా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. శివరాత్రి సందర్భంగా మార్చి 8న ఉదయం 5గంటల నుంచి మహా గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏక రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ఈవో లావణ్య తెలిపారు. రాత్రి 8 నుంచి 10 గంటల దాకా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం, రాత్రి 10 గంటల నుంచి 12.30 దాకా లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తామని వివరించారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్థలంలో వెలసిన గుడిసెలు

- బస్తీలో ఉద్రికత్త
- కేసు నమోదు

జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకున్న దుర్గాభవానీనగర్ బస్తీవాసులు

బంజారాహిల్స్, మార్చి 4: జూబ్లీహిల్స్ రోడ్ నెం 5లోని ఉమెన్ కో అపరేటివ్ సొసైటీలోని సుమారు 550 గజాల స్థలంలో దుర్గాభవానీనగర్ బస్తీవాసులు ఆదివారం రాత్రి గుడిసెలు వేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే.. ఉమెన్ కో అపరేటివ్ సొసైటీకి చెందిన 557 గజాల స్థలాన్ని 1991లో రవిశంకర్ అనే వ్యక్తి కొనుగోలు చేయగా, అప్పటి నుంచి ఖాళీగా ఉంది. కాగా, ఈ స్థలం దుర్గాభవానీనగర్ బస్తీకి చెందినదని, ఈ స్థలం తమకే చెందుతుందని బస్తీవాసులు వాదిస్తున్నారు. గత ఏడాది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు పరారయ్యారు. కాగా, ఇటీవల రవిశంకర్ తమ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించారు. దాంతో ఆదివారం రాత్రి స్థలంలోకి ప్రవేశించిన బస్తీవాసులు గుడిసెలు వేసుకున్నారు. దీంతో సోమవారం స్థలం యజమాని రవిశంకర్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఐపీసీ 447, 427, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా, స్థలం విషయంలో సుమారు 20 ఏండ్లుగా వివాదం కొనసాగుతుందని, కోర్టులో కూడా కేసులు ఉన్నాయని బస్తీవాసులు పేర్కొన్నారు.

పట్టపగలే.. చోరీ

- తాళాలు పగులగొట్టి ఆభరణాలు, నగదు అపహరణ

బంజారాహిల్స్, మార్చి 4: పట్టపగలే ఓ ఇంటి తాళాలు పగులగొట్టి దుండగులు చోరీకి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.., బంజారాహిల్స్ రోడ్ నం.5లోని దేవరకొండ బస్తీలో ఉంటున్న మహ్మద్ అజీమ్ ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. పని మీద అజీమ్ బయటకు వెళ్లగా, అతడి భార్య మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి అదే బిల్డింగ్‌లోని రెండో ఫ్లోర్‌లో బంధువుల ఇంటికి వెళ్లింది. గంటసేపటి తర్వాత కిందకు వచ్చి చూడగా ఇంటితాళాలు పగలగొట్టి కనిపించాయి. లోనికి వెళ్లి చూడగా అల్మారాలో ఉండాల్సిన 15 గ్రాముల మంగళ సూత్రం, రూ.10 వేల నగదు కనిపించలేదు. ఈ మేరకు బాధితుడు అజీమ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివాహేతర సంబంధం.. ఆపై భర్త వేధింపులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 4: వివాహేతర సంబంధం పెట్టుకొని తన భర్త వేధింపులకు పాల్పడుతున్నాడని దుండిగల్‌కు చెందిన షేక్ అజీము న్నీసా వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 2002లో సోమక్కపేటకు చెందిన షేక్ సాజిద్‌తో తనకు వివాహం జరిగిందన్నారు. తమకు ఒక కుమార్తె, ఒక కొడుకు ఉన్నారని, తమ సంసారం సాఫీగా సాగుతున్న తరుణంలో 2012లో తన భర్త ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను, పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. దీంతో పోలీసులను ఆ తర్వాత కోర్టును ఆశ్రయించానన్నారు. తనతో పాటు పిల్లలకు భరణం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని, అయితే, వేధింపులు మాత్రం ఆపలేదన్నారు. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో పాటు ఆమెకు సంబంధించిన వారు సైతం వేధిస్తున్నారని, తన భర్త కోర్టు ధిక్కారానికి పాల్పడడంతో పాటు తనపై, పిల్లలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని ఆమె పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

మండే ఎండలతో జాగ్రత్తగా ఉండాలి

మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌కు సన్మానం చేస్తున్న వీ ఆర్ ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

మణికొండ, మార్చి 4: రోజు రోజుకు పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ సూచించారు. వీ ఆర్ ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్, దిలీప్ కక్కడ్‌లు మాట్లాడుతూ, ఆదివారం వీ ఆర్ ఫర్ సహయోగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతానికి దోహదపడిన కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశామన్నారు. అలాగే, మణికొండ మున్సిపాలిటీలో వీ ఆర్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించామన్నారు. మండుతున్న ఎండల కారణంగా ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెక్కాంపూర్ శివాలయం, అల్కాపూర్ రోడ్ జంక్షన్, పాషా కాలనీ కేజీఎన్ జిరాక్స్, సెక్రటేరియట్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీలలో, సుందర్ గార్డెన్, నరసింహా స్వామి గుడి ఎల్ఐసీ కాలనీ బస్టాండ్, మర్రిచెట్లు శివాలయం రోడ్, చిత్రపురి ప్రభాకర్‌రెడ్డి విగ్రహం ప్రాంతాల్లో ప్రజల శ్రేయస్సు కోసం ఉచితంగా మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేస్తున్న ఆశా వర్కర్ లక్ష్మి

కొనసాగుతున్న పల్స్ పోలియో..

జూబ్లీహిల్స్, మార్చి 4: పోలియో రహిత సమాజం కోసం చేపడుతున్న పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమం ఫలవంతంగా కొనసాగుతోంది. మార్చి 6వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం కోసం వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో బస్తీలలో, కాలనీలలో సర్వే చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ కృష్ణానగర్‌లో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు సోమవారం ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించి చుక్కలు వేశారు.

ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఆకాష్ విజయం

ఎర్రగడ్డ, మార్చి 4: ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్ష పదవికి ఎన్ ఎస్‌కే ఆకాష్, చంద్రశేఖర్‌లు పోటీ చేయగా, ఆకాష్ 82 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఫలితాన్ని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన బాలేశ్వర్ ప్రకటించగానే, ఆకాష్ అనుచరులు బస్తీలో ఊరేగింపు నిర్వహించారు. రెండేండ్ల పాటు ఆకాష్ అధ్యక్ష పదవిలో కొనసాగుతాడని బాలేశ్వర్ పేర్కొన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన పలువురు ఆకాష్‌ను కలిసి అభినందించారు.

విద్యార్థులకు రోటరీ క్లబ్ సైకిళ్ల పంపిణీ

కోకాపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

మణికొండ, మార్చి 4: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట ప్రభుత్వ పాఠశాలలో ఇంటరాక్ట్ ఇన్‌స్టాల్లేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పలు కార్యక్రమాలను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా, ఆర్ట్ క్లాస్, వేస్ట్ మేనేజ్‌మెంట్, స్వచ్ఛ్ భారత్, సెల్ఫ్ డిఫెన్స్ సదస్సు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. బ్యాగ్ లెస్ డేగా సోమవారాన్ని జరిపినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రోటరీ క్లబ్ ప్రతినిధులు ఆరు సైకిళ్లను పంపిణీ చేశారు. వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ప్రణీత, ప్రతినిధులు స్వప్న, భార్గవ్, హమంతి, శ్రీనివాసులు, కుమార్, సుహాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ

ఎస్ఎఫ్ఏలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మార్చి 4: రోడ్లపై చెత్త చేరకుండా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలతో సోమవారం సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా రోడ్లపై జీవీపీ పాయింట్లు తొలగించడంతో పాటు స్వచ్ఛ ఆటోలతో ఇంటి వద్దే చెత్త సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. వ్యాపార సముదాయాల ముందు డబ్బాలు ఏర్పాటు చేసుకుని ఆయా దుకాణాల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ఆ డబ్బాలలోనే వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, నిబంధనలు పాటించకుండా రోడ్లపై చెత్త వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డాక్టర్ రవి, ఎస్ఎస్ విజయ్ కుమార్, ఈఎస్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
ARB.O.P.No. 75 of 2021

Between:
Ajay Infra Projects Pvt. Ltd,
Represented by its Director,
Boodati Subba Rao ...Petitioner
And
Late. Sri.Boggarapu Sitaramaiah,
S/o.Late B.Venkayya, Died per Lrs.
Boggarapu Prabhakar Rao & 9 ors
...Respondents

To
1) Smt. Samineni madevi
W/o. S. Nagaiah.
D/o. Late.Sri. Boggarapu Sitaramaiah,
Occ: House Wife, Age: Major
R/o. Sridevi Apartments, Lenin Nagar,
Khammam City & District.
2) Sri. Boggarapu Prabhakar Rao.
S/o. Late.Sri. Boggarapu
Sitaramaiah, Age: Major, Occ: Business,
R/o. Pandithapuram Village,
Kampalli Mandal, Khammam District.
3) Sri. Boggarapu Venkat Rao.
S/o. Late.Sri. Boggarapu Sitaramaiah,
Age: Major, Occ: Business,
R/o. Pandithapuram Village,
Kampalli Mandal, Khammam District.
4). Smt. K. Dakshayani,
W/o. Late. Boggarapu Sitaramaiah,
Age: Major, Occ: House Wife,
R/o. H-No. 2-93/91/93/B,
Seetharamaih College of Nursing,
Suraram Colony, Hyderabad.
5) B. Rukmini,
W/o. Late. Boggarapu Sitaramaaih
Plot No. 217/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad

You are hereby put to notice that above referred Petitioner has filed, above ARB. Petition U/s 9 of Arbitration and Conciliation Act. In this regard, the above Hon'ble court has ordered for taking out publication against you and posted said matter on 14.03.2024 for your appearance. If you fail to appear on said date before above Hon'ble court at 10:30 a.m. either in person or through counsel, and submit your version, the Hon'ble court will proceed and dispose of above Petition hearing the other parties to proceedings.

"By order of court"
Sd/- G.SHASHIDHAR REDDY
(TS/708/1992), Advocate
Office at 306,III Floor,V.N.R complex,
Kachiguda.Hyderabad-27
9849036891